## హురున్ గ్లోబల్ ఇండియన్ లిస్ట్-2024

హురున్ గ్లోబల్ ఇండియన్స్ లిస్ట్-2024 పేరుతో ప్రపంచంలో భారతీయ సంతతి వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న అగ్రగామి 200 కంపెనీల జాబితాను తొలిసారి హెచ్ఎస్‌బీసీ విడుదల చేసింది. జాబితాలో నిలిచినవారు.. సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల), సుందర్ పిచాయ్ (ఆల్ఫాబెట్ సీఈవో), నీల్ మోహన్ (యూట్యూబ్ సీఈవో), థామస్ కురియన్ (గూగుల్ క్లౌడ్ సీఈవో), శంతను నారాయణ్ (అడోబ్ సీఈవో), సంజీవ్ లాబా (లిండే సీఈవో), వసంత్ నరసింహన్ (నోవార్టిస్ సీఈవో), అరవింద్ కృష్ణ (ఐబీఎం సీఈవో), విమల్ కపూర్ (హనీవెల్ ఇంటర్నేషనల్ సీఈవో), కెవ్న్ లోబో (స్ట్రైకర్ సీఈవో). మహిళలు.. నేహా నర్ఖేడే (కాన్‌ఫ్లూయెంట్), అంజలి సూద్ (టుబి), యామినీ రంగన్ (హబ్‌స్పాట్), లీనా నాయర్ (చానల్ గ్లోబల్ సీఈవో), రేవతి అద్వైతి (ఫ్లెక్స్). ఈ జాబితాలో అత్యంత పిన్న వయస్కుడిగా కమ్యూర్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో తనయ్ టాండన్ (27 ఏళ్లు) నిలిచాడు.

# ఆత్మవిశ్వాసంతో శ్రమించు.. హైకోర్టు జాబ్ సాధించు

**తెలంగాణ హైకోర్టు, జిల్లా కోర్టుల్లో వివిధ క్యాటగిరీల్లో సుమారు 1674 ఖాళీలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు ఎంపిక, ప్రిపరేషన్ విధానం తెలుసుకుందాం..**

### ఎంపిక

- బహిరంగ పోటీ విధానంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

### పరీక్ష విధానం

- అన్ని క్యాటగిరీ ఉద్యోగాలకు మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ విధానంలో జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంగ్లిష్‌పై ప్రశ్నలుంటాయి. నెగెటివ్ మార్కులు లేవు.
- పరీక్ష తెలుగు, ఇంగ్లిష్‌లో నిర్వహిస్తారు.
- ఆఫీస్ సబార్డినేట్, ప్రాసెస్ సర్వర్ ఉద్యోగాల ఎంపిక పరీక్షల్లో జనరల్ నాలెడ్జ్‌పై 30 ప్రశ్నలు, జనరల్ ఇంగ్లిష్‌పై 15 ప్రశ్నలు అడుగుతారు. ఈ ప్రశ్నలన్నీ 10వ తరగతి స్థాయిలో ఉంటాయి. పరీక్ష సమయం 60 నిమిషాలు. ఇంటర్వ్యూ 5 మార్కులకు ఉంటుంది.
- జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, ఫీల్డ్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ మొదలైన అన్ని పరీక్షలకు జనరల్ నాలెడ్జ్ 60, జనరల్ ఇంగ్లిష్ 40 ప్రశ్నలు అడుగుతారు. సమయం 60 నిమిషాలు. ఇంటర్వ్యూ లేదు.

### సిలబస్

- నోటిఫికేషన్‌లో సిలబస్ గురించి వివరించలేదు. కేవలం జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంగ్లిష్ అని మాత్రమే పేర్కొన్నారు. గతంలో టీఎస్ హైకోర్టు నిర్వహించిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాలను పరిశీలించినపుడు సిలబస్ పరిధిపై కొంత అవగాహన ఏర్పడుతుంది. వీటి ఆధారంగా సిలబస్‌ను కింది విధంగా వివరించవచ్చు.

## కోర్టు ఉద్యోగాల ప్రిపరేషన్ ప్లాన్



- పై అంశాలపై పరీక్ష స్థాయిని బట్టి ప్రశ్నల ప్రమాణాలుంటాయి. సాధారణంగా నేరుగా ప్రశ్నలు వస్తున్నాయి. కొన్ని ప్రశ్నలు మధ్యస్థాయి ప్రమాణాలతో ఉంటాయి.
- కాబట్టి అభ్యర్థులు ఆందోళన చెందకుండా ఈ పుస్తకాన్ని సమగ్రంగా చదివి పునఃశ్చరణ చేస్తే గరిష్ఠ మార్కులు సాధించవచ్చు.

### ఎలా చదవాలి

- జనరల్ నాలెడ్జ్ అనే అంశం చాలా విస్తృతమైనది. దీనికి ఒక నిర్దేశితమైన పరిధి ఉండదు. కాబట్టి అభ్యర్థులు విస్తృతంగా అంశాలు చదివి గుర్తుంచుకోవాలి. జనరల్ నాలెడ్జ్‌తో పాటు కరెంట్ ఈవెంట్స్ కూడా చదవాలి. ముఖ్యంగా అవార్డులు, నియామకాలు, శాస్త్ర, సాంకేతిక రంగంలో వచ్చిన ప్రగతి, ప్రభుత్వ విధానాలు, సాంస్కృతిక మొదలైన అంశాలపై పట్టు సాధించాలి.
- భారత రాజకీయ వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, భారతదేశ చరిత్ర-సంస్కృతి, తెలంగాణ చరిత్ర-సంస్కృతి, ఉద్యమాలపై కూడాఅవగాహన ఉండాలి.
- జనరల్ ఇంగ్లిష్‌లో ఫంక్షనల్ గ్రామర్‌పై ఎక్కువ ప్రశ్నలు ఉంటాయి. పదాలు, అర్థాలు, సమానార్థాలు, వ్యతిరేక పదాలు, క్రియా రూపాలు, ప్రిపోజిషన్స్, ఆర్టికల్స్, స్పెల్లింగ్ ఎర్రర్స్ మొదలైన అంశాలపై ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయి. 10వ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలో ఉన్న గ్రామర్ అంశాలపై బాగా సాధన చేస్తే మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుంది.
- ఈ పరీక్ష కోసం మార్కెట్‌లో లభించే ప్రామాణిక పబ్లికేషన్ ప్రచురించిన పుస్తకాలను కూడా బాగా సాధన చేయాలి. పుస్తకాలను మూడు, నాలుగు సార్లు రివిజన్ చేసిన తర్వాత పరీక్షకు ముందు 10-15 రోజులు మోడల్ పేపర్స్ సాధన చేస్తూ ఉత్పన్నమయ్యే సందేహాలను పుస్తకాల్లో రిఫర్ చేసుకుని నివృత్తి చేసుకోవాలి.
- ఆత్మవిశ్వాసంతో నిరంతరం శ్రమిస్తూ క్రమశిక్షణతో చదివితే ఉద్యోగం సాధించవచ్చు.

## ప్రీవియస్ ప్రశ్నలు

1. **లోక్‌సభ మొదటి మహిళా స్పీకర్ ఎవరు?**
   1) సుమిత్రా మహాజన్ 2) సుష్మాస్వరాజ్
   3) నజ్మాహెప్తుల్లా 4) మీరాకుమార్
2. **ఒడిశాలోని కలహండి జిల్లా జానపద నృత్యం?**
   1) చప్పేలి 2) కల్బేలియా
   3) హుముురా నాచా 4) బాగురంబ
3. **1991లో దేశంలో ఆర్థిక సరళీకరణ తన మనుగడ ప్రారంభించినపుడు అప్పటి ఆర్థిక మంత్రి ఎవరు?**
   1) వీపీ సింగ్ 2) పీవీ నరసింహారావు
   3) మన్మోహన్ సింగ్ 4) ప్రణబ్ ముఖర్జీ
4. **ఒలింపిక్ నినాదం 'సిటియస్, అల్టియస్, ఫోర్టియస్' అర్థం ఏమిటి?**
   1) రన్నర్, క్లైంబర్, బిల్డర్
   2) ఐకమత్యమే మహాబలం
   3) నీరు, గాలి, భూమి
   4) స్విఫ్టర్, హయ్యర్, స్ట్రాంగర్
5. **1526లో జరిగిన మొదటి పానిపట్టు యుద్ధం మొఘల్ సామ్రాజ్యం ఆరంభానికి చిహ్నం. ఈ యుద్ధంలో బాబర్ ఎవరిని ఓడించాడు?**
   1) ఇబ్రహీం లోడి 2) కుతుబుద్దీన్ ఐబక్
   3) చెంఘిజ్ ఖాన్ 4) మహారాణా ప్రతాప్
6. **భారత్ తన అతిపొడవైన సరిహద్దును ఏ దేశంతో పంచుకుంటుంది?**
   1) నేపాల్ 2) చైనా 3) బంగ్లాదేశ్ 4) పాకిస్థాన్
7. **Select the most appropriate option to fill in the blank. I am senior ...... him**
   1) at 2) To 3) than 4) then
8. **Select the option that best gives the meaning of the given phrase. Call up**
   1) Welcome 2) To phone
   3) Invite 4) Happen
9. **Select the most appropriate ANTONYM of: LEND**
   1) Revenue 2) Loss 3) Beg 4) Borrow
10. **Select the most appropriate Synonym of the given word. ABROGATE**
    1) Absolute 2) Eradicate
    3) Hateful 4) Continue
11. **Select the CORRECTLY spelt word from the option.**
    1)Phenomenon 2) Excellant
    3) Preserveed 4) Possesive
12. **Select the option that best gives the meaning of the given phrase.**
    Take aback
    1) Surprised 2) Show off
    3) Take after 4) Take back

**సమాధానాలు**

**1-4, 2-3, 3-3, 4-4, 5-1, 6-3, 7-2, 8-2, 9-4, 10-2, 11-1, 12-1.**

### జనరల్ నాలెడ్జ్‌లోని అంశాలు

1) భారతదేశ చిహ్నాలు
2) దేశాలు, రాజధానులు, కరెన్సీలు
3) అతిపొడవైని, పెద్దవి, చిన్నవి
4) ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కూటములు
5) ప్రథమ వ్యక్తులు, గ్రంథాలు, రచయితలు
6) ప్రముఖ ఆవిష్కరణలు, ఆవిష్కరణ కర్తలు
7) అవార్డులు, క్రీడలు, ముఖ్యమైన దినోత్సవాలు
8) గిరిజన తెగలు, సంస్కృతి, నృత్యాలు
9) శాస్త్ర, సాంకేతిక అంశాలు
10) కరెంట్ అఫైర్స్

### జాతీయ అంశాలు

1) భారతదేశ చరిత్ర
2) భారత రాజ్యాంగం
3) భారత ఆర్థిక వ్యవస్థ
4) భారత భౌగోళిక అంశాలు

### తెలంగాణ అంశాలు

1) తెలంగాణ చరిత్ర-సంస్కృతి
2) తెలంగాణ భౌగోళిక అంశాలు
3) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

### జనరల్ ఇంగ్లిష్

1) ఇంగ్లిష్ గ్రామర్
   ఎ. ది నౌన్
   బి. ది ప్రొనౌన్
   సి. ది అడ్జెక్టివ్
   డి. ది వెర్బ్
   ఇ. ది అడ్‌వెర్బ్
   ఎఫ్. ది ప్రిపోజిషన్
   జి. ది కంజక్షన్
   హెచ్. ది ఇంటర్‌జక్షన్
2) సినానిమ్స్



3) ఆంటోనిమ్స్
4) వన్ వర్డ్ సబ్‌స్టిట్యూషన్
5) స్పెల్లింగ్ ఎర్రర్
6) ఇడియమ్స్, ఫ్రేజెస్

బి. కృష్ణారెడ్డి
డైరెక్టర్
జీబీకే పబ్లికేషన్స్,
క్లాస్ వన్ స్టడీ సర్కిల్



## నోటిఫికేషన్స్

### ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో...

రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో నావిక్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 300
**పోస్టులు:** నావిక్ (జనరల్ డ్యూటీ), నావిక్ (డొమెస్టిక్ బ్రాంచీ)
**అర్హతలు:** ఇంటర్, పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి
**వయస్సు:** 18-22 ఏండ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** నాలుగు దశల్లో జరుగుతుంది
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 25
**వెబ్‌సైట్:**https://joinindiancoastguard.cdac.in

### సుప్రీం కోర్టులో..

సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియాలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 241
**పోస్టులు:** జూనియర్ కోర్టు అసిస్టెంట్
**అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ నాలెడ్జ్, టైపింగ్, అనుభవం ఉండాలి
**దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
**చివరితేదీ:** మార్చి 8
**వెబ్‌సైట్:** https://www.sci.gov.in



### ఎస్‌బీఐలో...

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 41
**పోస్టులు:** చీఫ్ ఆఫీసర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్
**విభాగాలు:** సెక్యూరిటీ, డాటా సైంటిస్ట్
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 24
**వెబ్‌సైట్:** https://bank.sbi/web/ careers

### ఎన్‌ఆర్‌డీఆర్‌ఎంలో...

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలోని నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రీక్రియేషన్ మిషన్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 6881
**పోస్టులు:** జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్, అకౌంట్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా మేనేజర్, ఎంఐఎస్ మేనేజర్, ఎంఐఎస్ అసిస్టెంట్, ఎంటీ అఫిషియల్, ఫీల్డ్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరాలు
**అర్హతలు:** పోస్టును బట్టి పదోతరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
**వయస్సు:** 23- 43 ఏండ్ల మధ్య ఉండాలి.
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 24
**వెబ్‌సైట్:** https://nrdrm.com

### ఐవోసీఎల్‌లో...

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్)లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 246
**పోస్టులు:** జూనియర్ ఆపరేటర్, జూనియర్ అటెండెంట్, జూనియర్ బిజినెస్ అటెండెంట్
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 23
**వెబ్‌సైట్:** https://iocl.com

### హెచ్‌పీసీఎల్‌లో...

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 234
**పోస్టులు:** జూనియర్ ఎగ్జిక్యూటివ్
**విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్ టెక్నాలజీ, ఇన్‌స్ట్రుమెంటేషన్ తదితరాలు
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో **చివరితేదీ:** ఫిబ్రవరి 14
**వెబ్‌సైట్:** https://www.hindustanpetroleum.com